క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

మోటకొండూరు : మండల కేంద్రంలోని కల్లు గీతా కార్మిక సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాజుల బాలరాజు, ఉపాధ్యక్షుడిగా లోడు ఉప్పలయ్య, డైరెక్టర్లు గాజుల సత్తమ్మ, స్వామి, గడ్డం వెంకటేశ్, శ్రీనివాస్, మంగమ్మలను ఎన్నుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు(ఎం): మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకాన్ని దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తహసీల్దార్ ఎం. జయమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్లెర్ల-2(ఈడబ్ల్యూఎల్ఎస్), లింగరాజపల్లి(ఓసీ మహిళ, తిమ్మాపురం(ఎక్స్-ఎస్, ఓసీ), పోతిరెడ్డిపల్లి(ఎస్సీబీసీ-బి), రాఘవాపురం(ఎస్సీబీసీ-ఏ), రాయిపల్లి(ఓసీ), ఆత్మకూరు(ఎం)-2 ఓసీ మహిళ), సారగండ్ల గూడెం(ఎస్సీ), మొదుగుకుంట(ఓసీ)కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కోరారు. కనీస విద్యార్హత పదవ తరగతి అని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను వచ్చే నెల 9 సాయంత్రం ఆరు గంటల లోపు ఆర్డీఓ కార్యాలయం భువనగిరికి పంపించాలని తెలిపారు.

బొమ్మలరామారం : మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తహసీల్దార్ పద్మసుందరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రామలింగంపల్లి, సోలీపేట్, కంచల్ తండా, తిరుమలగిరి, యావపూర్, వాలు తండా, రంగాపూర్, పిల్లిగుండ్ల తండా, ఫక్కీరు గూడెం, మైసిరెడ్డిపల్లి, గజ్జిరాళ్ల తండా, కాండ్లకుంట తండా, బండకాడిపల్లి గ్రామాల్లో రేషన్ డీలర్ నియమాకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.

రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని అల్లందేవిచెర్వు గ్రామంలో రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు గ్రామస్తులు శుక్రవారం ఆర్డీఓ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రేషన్‌షాపు లేకపోవడంతో వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సుర్వి రాజు, ఎస్.వెంకటేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేడ్కర్ చిత్రాన్ని ముద్రించాలి

బొమ్మలరామారం : కరెన్సీపై బీఆర్ అంబేడ్కర్ చిత్రాన్ని ముద్రించాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వివక్షతకు గురవుతున్న అణగారిన జాతులను చైతన్యం చేసి సామాజిక న్యాయం కోసం కృషి చేసిన అంబేడ్కర్ అన్ని వర్గాలకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, మైలారం సుదర్శన్, మైసయ్య, సత్యనారయణ, శ్రీరాములు, యాదగిరి, ఆశయ్య, నవీన్, పోచయ్య, నర్సింహ, స్వామి పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి ఆవు మృతి

యాదగిరిగుట్ట రూరల్: విద్యుత్ తీగలు తగిలి పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని మల్లాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బత్తెపు కిష్టయ్యకు చెందిన పాడి ఆవును తమ వ్యవసాయ భూమిలో మేపుతుండగా గ్రామంలో ఉన్న ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమకు వెళ్లే విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తెగి ఆవు మీద పడ్డాయి. దీంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు లక్ష ముప్పై వేల వరకు ఉంటుందని రైతు వాపోయాడు .

కంఠమహేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠాపన

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలాభిషేకం నిర్వహించారు. కంఠమహేశ్వర స్వామి మాలధారణ వేసుకుని బోనాలను ,గంపలను స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, టీ పీసీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మధుయాష్కి, అంజయ్య, బండి భద్రయ్య, సాకరగౌడ్ ఉప్పలయ్య పాల్గొన్నారు.



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

పశు బీమా..ఏదీ ధీమా?

- నాలుగేళ్లుగా నిలిచిన పథకం
- ప్రమాదవశాత్తు పశువులు చనిపోతే అందనిసాయం
- ఆందోళనలో పాడి రైతులు



పశువులకు టీకా వేస్తున్న పశు వైద్యాధికారి (ఫైల్)

ఆలేరురూరల్ : రాష్ట్రంలో పాడి గేదేలకు బీమా పథకం నిలిచిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగేళ్లుగా నిలిచిపోయిన పశుబీమా పథకం పునరుద్ధరణకు నోచుకోవడం లేదు. రోగాలతో పాటు విద్యుదాఘాతానికి పశువులు మృతి చెందడం, ఇతర ప్రమాదాల బారిన పడడం వంటి సందర్భాల్లో పశువుల పెంపకంపైనే ఆధారపడిన రైతు కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. ఆలేరు మండలంలో ఎక్కువ మంది రైతులు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్నారు. పశుసంవర్ధకశాఖ గతంలో చేపట్టిన గణాంకాల ప్రకారం మండలంలో 325 ఎద్దులు, 7991ఆవులు, 6102 గేదలు, 1140 గొర్రెలు, 4828 మేకలు ఉన్నాయి. ప్రస్తుతం వీటికి బీమా సౌకర్యం లేదు. ప్రకృతి వైపరీత్యాలతో పాడి పశువులు చనిపోతే పేద, మధ్య తరగతి కుటుంబాల్లో పథకం ఎంతో ఆర్థిక తోడ్పాటును ఇచ్చేది. ప్రస్తుతం అప్పు చేసి కొన్న పశువులు అర్ధాంతరంగా చనిపోతే రైతు పరిస్థితి దుర్భరంగా మారుతోంది. ఇదిలా ఉండగా గొల్లకుర్మల సంక్షేమం కోసం సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకానికి ప్రభుత్వం మొదటిసారి బీమా సౌకర్యం కల్పించింది. గొల్లకుర్మలకు పంపిణీ చేసిన గొర్రెలకు బీమా కాలం ముగిసిన తర్వాత రెన్యూవల్ చేయలేదు. దీంతో వివిధ కారణాలతో గొర్రెలు మృత్యువాత పడితే బీమా పరిహారం అందక లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. పశువులకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించి ఆదుకోవాలని పలువురు పాడి రైతులు కోరుతున్నారు.

ఆర్థికంగా నష్టపోతున్నాం



పాడి ఆవులు, గేదెలతో పాటు ఎద్దులకు బీమా అమలు చేస్తే ఎంతో ధీమా ఉంటుంది. వ్యాధులు, ఇతర కారణాలతో పశువులు చనిపోయినప్పుడు ఆర్థికంగా నష్టపోతున్నాం. ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరుతున్నాం.

– పేరపు స్వామి, యువ రైతు, మంతపురి

నిధులు కేటాయించ లేదు



గతంలో ఉన్న పశువుల బీమా పథకాన్ని ప్రభుత్వం నాలుగేళ్లుగా నిలిపివేసింది. దీంతో పశుపోషకులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు బీమా పథకం వివరాలు అడుగుతున్నారు. ప్రభుత్వం నిధులు కేటాయిస్తే బీమా సౌకర్యం కల్పించే వీలుంది.

– చైతన్య, పశు వైద్యాధికారి, ఆలేరు

అండర్‌పాస్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వినయ్ యాదవ్

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ నగర అధ్యక్షుడు చిట్టబోలు వినయ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గత 42 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు నిర్మించడంలో ఎమ్మెల్యేకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సగం పనులు పూర్తి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల జాప్యంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బడుగు జాహంగీర్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ, పేరానందు, కటకం వెంకటేష్ వనయ్, బొట్ల సంపత్, బండెల సుభాష్, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగాభవానీ కల్యాణ మహోత్సవం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో గంగభవానీ ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం కనులపండువగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పంచామృత అభిషేకాలు శాంతిహోమం అనంతరం శివపార్వతులు, గంగాభవానీ కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. గంగపుత్ర సంఘం రాష్ట్రఅధ్యక్షుడు దీటి మల్లయ్య ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్‌కుమార్, రచ్చ లక్ష్మన్, రమేష్, శ్రీనివాస్, సోలయ్య, శ్రీనివాస్, రచ్చ సుదర్శన్, ఉపేందర్ పాల్గొన్నారు.

'సీఎం కప్' క్రీడలను జయప్రదం చేయాలి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న కె.యాదయ్య

మోత్కూరు : ఈ నెల 16, 17 తేదీలలో మండల స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలను జయప్రదం చేయాలని మండల ప్రత్యేక అధికారి కె.యాదయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల్లో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 16, 17 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు పురుషులకు, మహిళలకు 15 సంవత్సరాల నుంచి 36 సంవత్సరాల వయస్సు గల వారు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పాల్గొనాలని కోరారు. యువజన సంఘాలు వాటి విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ నెల 15వ తేదీ లోపు తమ జట్ల పేర్లను ఎం.రాంరెడ్డి సెల్ 9963992460, సీహెచ్.యాదయ్య 9701674356లకు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీఓ రవూఫ్అలీ, ఫిజికల్ డైరెక్టర్ రాంరెడ్డి, పీఈటీలు సీహెచ్.యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ పరకాల శ్రీశైలం, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ కరుణాకర్, రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఈ నెల 15,16,17 తేదీల్లో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ కప్ మండలస్థాయి పోటీలను జయప్రదం చేయాలని ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల యువతీ, యువకులు ఈ నెల 14న తమ పేర్లను పీఈటీ పూల నాగయ్యకు 9848387964 నంబర్‌ను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఎస్ఐ వెంకట శ్రీను, కేతావత్ రవీందర్, మురళి, సర్పంచ్ లావణ్య, ఎంపిఓ సలీం తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 16, 17 తేదీలలో నిర్వహించనున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జయప్రదం చేయాలని ఎంపీడీఓ బాలశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 తేదిలోపు పీడీ భావనకు 9705718249, పీఈటీ శ్రీనివాస్ 9492674536నంబర్లకు కాల్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

యాదగిరిగుట్ట రూరల్: నెల 15,16,17 తేదీల్లో సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కారం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, తహసీల్దార్ శోభన్‌బాబు, ఎస్ఐ చంద్రశేఖర్, ఎంపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



భువనగిరి : నర్సులను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు



రామన్నపేట : కేక్ కట్ చేస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరన్న, నర్సులు



సంస్థాన్ నారాయణపురం : నర్సును సన్మానిస్తున్న రహీంషరీఫ్



ఆత్మకూరు(ఎం) : కేక్ కట్ చేస్తున్న నర్సులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసి రిటైరైన నర్సులు సుగుణ, జయలక్ష్మీ, చంద్రకళ, సులోచన, షాహిబి, లలిత, వెంకమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నర్సులకు సన్మానం

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆస్పత్రి నర్సులను సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ నర్సులు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పడమటి జగన్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ రవీందర్, సన్మాన గ్రహీతలు సుజాత, జయమ్మ, విజయకుమారి, సంతోషిమాత, సుమతి వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. మైనార్టీ నాయకుడు రహీంషరీఫ్ ఆధ్వర్యంలో పలువురు నర్సులను సన్మానించారు.

నర్సుల సేవలు వెలకట్టలేనివి

రామన్నపేట : రోగులకు నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వీరన్న అన్నారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. అనంతరం నర్సులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వేతప్రియాంక, బివైలింగా హెడ్‌నర్సులు సువర్ణ, సుజాత, స్టాఫ్‌నర్సులు సైదా, సుశీలారాణి, ఇందిర, రాజకుమారి, కల్పన, పద్మ, భూపాల, సున్ని, స్వప్న, సంధ్య, రావీటి సతీష్, రేష్మా, మహేందర్, లతీఫ్ పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి విలియం కేరి, సిబ్బంది వెంకటరాజు, సాంబులమ్మ, కొమురయ్య మీన, మమత, ధనలక్ష్మి, ఎల్లమ్మ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం



రామన్నపేట : మే డే ఉత్సవాల్లో పాల్గొన్న 1104 యూనియన్ నాయకులు

రామన్నపేట : విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 1104యూనియన్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ యూనియన్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షుడు ఆలే రమేష్, సెక్రటరీ గంగుల సోమేశ్వర్ రెడ్డి అన్నారు. ఇంద్రపాలనగరం సబ్‌స్టేషన్ ఎదుట శుక్రవారం 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ జెండాను ఎగురవేసి మాట్లాడారు. యూనియన్ బలోపేతానికి ప్రతి కార్మికుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్కం వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్‌రెడ్డి, సెక్షన్ లీడర్ వేణు, తిరుమలయ్య, సోముల యాదగిరి, జావిద్, మల్లయ్య, రాములు, బల్గూరి నర్సింహ, ప్రభాకర్, శ్రీనివాస్, సురేష్, మహేష్, సోమయ్య, యాదగిరి, చాంద్, దేవేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సరూర్‌నగర్‌లో టీపీసీసీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలను కోరారు. ఆయనవెంట ఎండీ జమీరొద్దిన్, సాల్వేరు అశోక్, గురుకు శివ, ఎండీ మహబూబ్ అలీ, మేడి శంకరయ్య, మహేశ్వరం అశోక్, సోముల లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ కనుకదుర్గా దేవి వార్షికోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం శ్రీ కనుకదుర్గ దేవాలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బేతి రాములు, మంగ నర్సింహులు, పుట్ట మల్లేష్, తునికి దశరథ, ఐత వెంకటేష్, నర్సింహులు, దూడల రవి, గణగాని రాము, బాలరాజ్, శివ, సముద్రాల శ్రీధర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మర్రిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జంపాల ప్రమీల కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం యాదయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి సత్తిరెడ్డి, పెంటయ్య, సత్తయ్య, సురేష్, ఆనంద్, వెంకటేష్, నాగరాజు, పర్శి పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం–టేకులసోమారం గ్రామాల మధ్యన రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు చేపట్టాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టే సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో త్వరగా ధ్వంసమైందన్నారు. అధ్వానంగా ఉన్న రోడ్డులో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చీరిక శ్రీశైలం రెడ్డి, రాగీరు కృష్ణస్వామి, రేపాక ముత్యాలు, ఏలిమినేటి మల్లారెడ్డి, గడ్డమీది ధనుంజయ్య, గంగదారి నర్సింహ, ఏనుగు మధుసూదన్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన పిల్లి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి శుక్రవారం మృతిడి కుంటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి, దశరథ, మాజీ సర్పంచ్ శంకరయ్య పాల్గొన్నారు.

రొడ్డ అంజయ్య సేవలు మరవలేనివి



చౌటుప్పల్ : రొడ్డ అంజయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



భువనగిరిటౌన్: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ : పేద ప్రజల హక్కుల సాధన కోసం రొడ్డ అంజయ్య చేసిన పోరాటాలు మరువలేనివని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.వెంకటరాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్‌లు అన్నారు. మండలంలోని రంగారెడ్డి స్మారక భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు రొడ్డ అంజయ్య ప్రథమ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు నారి ఐలయ్య, కొండమడుగు నర్సింహ, నాయకులు జూకంటి పౌలు, గంగేదేవి సైదులు, బండారు నర్సింహ్మా, బత్తుల శ్రీశైలం, బూర్గు కృష్టారెడ్డి, సీహెచ్.వెంకటేశం, దోనూరి నర్సిరెడ్డి, కందాల రవీందర్ రెడ్డి, అంతటి అశోక్, గుంటోజి శ్రీనివాస్‌చారి, సిరిపంగి స్వామి, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవ రెడ్డి, అలివేలు, బోయ యాదయ్య, రొడ్డ రాములమ్మ, అశోక్, భగత్, సోని, స్వరాజ్యం, జ్యోతి పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : సీపీఎం సీనియర్ నాయకుడు రొడ్డ అంజయ్య ప్రథమ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ శాఖ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, నాయకులు బోడ భాగ్య, బందెల ఎల్లయ్య, ముత్యాలు, అన్నంపట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం రొడ్డ అంజన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐటీయూ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొక్కొండలింగయ్య, తూటి వెంకటేశం, బింగి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి



దీక్షకు మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

భువనగిరిటౌన్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్షకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల కనీస డిమాండ్లు పరిష్కరించని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. అలాగే సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య సంఘీభావం తెలపారు. కార్యక్రమంలో నాయకులు బండారు రవివర్ధన్, బట్టు రామచంద్రయ్య, లింగస్వామి, కృష్ణాగౌడ్, జహంగీర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

ఆత్మకూరు(ఎం): ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీఓ బి. యాదగిరి అన్నారు. శుక్రవారం శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లకు జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద వంద రోజుల పని దినాలను పూర్తి చేసుకున్న కుటుంబాలకు నిర్వహించనున్న స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధి కింద అగర్‌బత్తి తయారు, క్యాండిల్స్ తయారీ, కుంకుమ తయారీలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ జేడీఎం రాజీవ్, ఏపీఎం పక్కీరయ్య, ఏపీఎం బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ యాదగిరి

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

వలిగొండ : తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నారు. మండలంలోని టేకుల సోమారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి మాట్లాడారు. రైతులు నిల్వచేసిన ధాన్యం ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా తడిసి మొలకత్తిందన్నారు. ఈ కార్యక్రమంలో బర్రె నరేష్,చిగురి బాలకృష్ణ , నారగోని రాస్టు, సైదులు , వినయ్ , గణేష్ , ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



దత్తాయపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

తుర్కపల్లి: కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని దత్తాయపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నకూచి రాంమోహన్‌శర్మ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్దారెడ్డి, కార్యదర్శి నర్సింహులు, మెడికల్ ఆఫీసర్ రాజయ్య, డాక్టర్ వాస్తవరెడ్డి, రాహులు, ఆశలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సిరివేణికుంటలో బొడ్రాయి పండుగ



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : మండలంలోని సిరివేణికుంట గ్రామంలో శుక్రవారం ఘనంగా బొడ్రాయి పండుగను ఘనంగా జరుపుకున్నారు. వేడుకలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, గ్రామ సర్పంచ్ , వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.